**ఉదయం తొమ్మిది గంటల కావొస్తుంది. అప్పటివరకు త ప్రతాపం చూపిస్తున్న**

సూరీడు "ఎమర్జన్సీ"లా కమ్ముకొచ్చి కారుమబ్బుల చాటుకు తన నియోజకవర్గ ప్రజల్ని చూసిన ఎం. ఎల్. ఏ తప్ప కున్నట్లు తప్పుకున్నాడు.

చల్లగాలి మొదలయింది. కొం చె సేపట్లో వర్షం మొదలయింది. అలా మొ లయిన వర్షం ఏకధాటిగా కురుస్తూనే ఉంది

"గురూ ఇంక యిప్పట్లో ఈ వా ఎలాగూ మనల్ని వదిలేట్టు లేదుగాని మ కార్యక్రమానికి నాంది పలుకుతున్నాను" అంటూ విస్కీ బాటిల్ తీశాడు చిరంజీవి

"శుభస్య శీఘ్రం" గ్లాసులు సర్దాడ ఆనంద్.

గ్లాసులు ఢీ కొట్టుకున్నాయి.

"ఇలాగే ప్రతి సంవత్సరం చిరంజీవి కాలేజీ యూనియన్ సెక్రటరిగా ఎన్నిక కావాలి." ఆనంద్ ఆనందంగా అరిచాడు.

"స్టాపిట్. వాట్ బ్లడీ సెక్రటరీ. మన వాడు యిలా ఎదిగి ఎదిగి వెంటనే కాబి నెట్ మంత్రి కావాలి. వాడికివే నా ఆశీ స్సులు." పిచ్చిరెడ్డి గ్లాసెత్తి చిరంజీవి నెత్తిన పెట్టాడు.

"థాంక్స్ బ్రదర్స్. మీలాంటి వాళ్ళ అండ కొండలా నాకుంటే నేను సాధించ లేంది ఏముంటుంది. అంతామీ చలువ." వాళ్ళిద్దరి గ్లాసులోకి మరికాస్త "విస్కీ" పోస్తూ అన్నాడు చిరంజీవి.

"ఈ విషయంలో నీకేం చింత అక్కరలేదు."


ఏ విషయంలోనైనా నీ చెంత వేం వుంటాం.

సెభాష్. కారీఆన్...."

"అరేయ్- చిరంజీవీ. రేపు మన యూనియన్ ఇనాగరేషన్ ఫంక్షనుకు చీఫ్ మినిష్టరు వస్తున్నాడుగదా! నీకు యిదే మంచి అవకాశం! నిదానంగా ఆయన్ని లైన్లోపెట్టు! ఇక రాబోయే ఎన్నికల్లో ఏ ఎం.ఎల్.ఏ. టిక్కెట్టో పట్టొచ్చు!" తర్వాత మినిష్టర్ చేపట్టొచ్చు!.

"ఆలసించిన ఆశాభంగం! ఆలస్యం విషం అన్నారు మన సీనియర్లు!"

"అవునా అలాంటి అవకాశం సంపా దించాలనే కదా! నేను సి.యం.ను పిలిపిం చాను" అన్నాడు వాళ్ళిద్దర్ని చూస్తూ చిరంజీవి.



మందు ప్రభావం వీళ్ళ ముగ్గురి పైన పనిచేయడం ప్రారంభించింది. సరిగ్గా అదే సమయానికి వరుణదేవుడు తన రూటు మార్చుకున్నాడు. వర్షం తగ్గింది.

"గురూ! రేపటి ప్రోగ్రాంకు ఏర్పాట్లు ఎలా వున్నాయో! అలా కాలేజీ వైపుకు వెళ్లొద్దాం" చిరంజీవి గ్లాసు ప్రక్కన పడేసాడు.

"అలాగే! నువ్వు కారూ, గీరూ! అనవద్దు దగ్గరే నడిచి వెళ్దాం పాదయాత్ర లాగ!"

"ఎస్. అలాగే! మరినీవుదార్లో! బారూ బీరూ! అనవద్దు"

ముగ్గురు కాలేజీవైపు నడక సాగించేరు. ముగ్గురూ ఆవేళ అనుకున్నట్లుగా "వైట్ డ్రస్"లో వున్నారు.

వర్షం వెలిసింతర్వాత రోడ్ల మీదుగా నీరు ప్రవహించసాగింది. కురిసింది పెద్ద వర్షం కావడం మూలాన రోడ్డు మీద ఏముందో కూడ తెలియడం లేదు.

మిత్రత్రయం కాలేజీ దగ్గరకు చేరుకోసాగారు, అంతలో మంచి స్పీడుగా ఒక ఆర్. టి. సి. బస్ వాళ్ళ ప్రక్క నుంచే వెళ్ళింది. ముగ్గురూ బురదనీరు పీదపడి ఒకేసారి గట్టిగా అరిచేరు. కానీ అప్పటికే బస్ ముందుకు వెళ్ళిపోయింది.

"అరే.... దొంగనాకొ...."

"అరే! మాకా!"

"వీడి అంతు తేల్చాలి. నెంబరు చూశారుగా. వీడి తోలు వలవాలి." చిరంజీవి కోపంతో మండిపడ్డాడు.

"ఎస్ గురూ! వీడి పొగరు అణచాలి. వీళ్ళకు కళ్ళు నెత్తికొచ్చాయి. బస్సులు వాళ్ళ యిష్టమొచ్చిన చోట ఆపటం, వాళ్ళ యిష్టమొచ్చినట్లు పోనీయడం" ఆనంద్ అందుకున్నాడు ఆవేశంగా.

"ఇంకేంట్రా చూసేది! ఈబస్ తగలపెట్టకపోతే నా పేరు పిచ్చిరెడ్డే కాదు." మీసం మెలేసాడు పిచ్చిరెడ్డి పిచ్చికోపంతో.

అసలే కోతులు. అంతకుముందే మందు పుచ్చుకున్నాయి. దానికితోడు ఇక విప్పులు తొక్కుతున్నాయి. వాళ్ళ బుర్రల్లో ఆలోచనలు హైద్రాబాద్ గొడవల్లా గబగబా పెరగసాగేయి.

మరో ఐదు నిమిషాల్లో కాలేజీ దగ్గరకు చేరుకున్నారు మిత్రులు.

ఏమయింది....ఏమయింది!ఏమయింది! విద్యార్థుల ప్రశ్నలు.

షేమ్! షేమ్! షేమ్! విద్యార్థి మల నవ్వులు.



చిరంజీవి జరిగింది చెప్పాడు. విద్యార్థులు ప్రోగయ్యారు. అంతలో అటువైపు నుండి వచ్చిన బస్‌మీద రాళ్ళ వర్షం ప్రారంభమయింది.

బస్ ఆపి దిగిన డ్రయివర్ని కొట్టారు
ఆర్. టి. సి.. డౌన్....డౌన్....డౌన్
అద్దాలు పగిలాయి. టయిర్లు చితికి పడ్డాయి. దిక్కుతోచని డ్రయివరు కండక్టరు బస్ వదలి డిపోవైపు బయల్దేరారు
విద్యార్థులు రెచ్చిపోయారు. అంతలో అసలు నీళ్ళు చిందిన బస్సు వచ్చింది.

పిచ్చిరెడ్డి దానివైపు తన వానర సైన్యంతో కదిలేడు. బస్ పూర్తిగా దగ్ధమయేసరికి పోలీసులు రంగ ప్రవేశం చేసారు.

డిపోనుండి డ్రయివర్లు, ఇతర మెకానిక్కులు రెండు బస్సులనిండా "రాడ్"లు పట్టుకుని దిగారు.

పోలీసులముందే ఘర్షణ మొదలయింది.
లాఠీచార్జీ విఫలమయింది.
కొట్లాటలు మొదలయ్యాయి.
చివరకు కత్తిపోట్లు.
పోలీసులు గాలిలోకి కాల్పులుజరిపారు. అప్పటికి పరిస్థితి శాంతించింది. ఎవరిదార్ని వాళ్ళు వెళ్ళారు. తర్వాత సాయంత్రం నాలుగ్గంటల ప్రాంతంలో నాలుగయిదు కాలేజీలవాళ్ళు జట్లు జట్లుగా బయల్దేరి కనిపించిన ప్రతి "బస్" పైన రాళ్ళు రువ్వుతు ఆటంకపరచసాగేరు. చిరంజీవికున్న పరపతి అలాంటిదిమరి.

ఆర్. టి. సి. వాళ్ళు కూడా ఎక్కడి బస్ అక్కడ ఆపి తమకు దొరికిన వాళ్ళనల్లా కొట్టసాగేరు.

మొత్తంమీద గొడవ ప్రజ్వరిల్లింది. ఈలోగా కొంతమంది సంఘవిద్రోహులు కత్తిపోట్లకూ దిగారు.... చిలికి చిలికి గాలివాన అయింది. ఎక్కడ ఏంజరుగుతుందో తెలియని స్థితి. ఎక్కడ ట్రాఫిక్ అక్కడే నిలిచిపోయింది. ఎవరికందిన షాపుని వాళ్లు దోచుకోసాగారు.

చివరకు పోలీసు కాల్పులు. పరిస్థితి కాల్పులు దాటి కర్ఫ్యూకి వచ్చింది. ఇద్దరు ముగ్గురి మరణం. గొడవ గొడవగా ఉంది హైదరాబాదంతా. అట్టుడికినట్లు ఉడికిపోసాగింది.

ఈ సంఘటన మీద ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకుని చిరంజీవి వాళ్ళ "ప్రిన్సిపాల్"ని అసలు ఏం జరిగిందో విచారణ చేయమన్నారు.

ప్రిన్సిపాల్ రావుగారు, ఇద్దరు ముగ్గురు లెక్చరర్లతో కలిసి చిరంజీవి వాళ్ళమీద నీళ్లు పడిన ప్రదేశానికి వచ్చారు.

అసలు విషయం ఇది.

ఆ రోడ్డుమీద రెండు గోతులున్నాయి. ఆ గోతుల్లో నిల్వ వున్న నీళ్ళు బస్సు స్పీడుగా వెళ్ళడం వలన చింది చిరంజీవి వాళ్ళమీద పడ్డాయి.

"రోడ్డు బాగావుంటే ఆ నీళ్ళు చింది వీళ్ళమీద పడవు" అన్నాడు ఒక లెక్చరర్.

"అక్కడ గోతులున్న సంగతి బహుశా ఆ డ్రయివరుకు తెలియకపోవచ్చు."

"ఏమయినా ఇలా స్పీడుగా ఎందుకు పోవాలి?"

"బట్టలు తడిస్తే ఉతుక్కోవచ్చు. చూడండి! కాల్పుల్లో మరణించినవారు మళ్లీ బ్రతుకుతారా?"

రావుగారు గంభీరంగా ప్రశ్నించారు.

"మనం ఏదయినా చేసేటప్పుడు ఆలోచించాలయ్యా. ఎవరిది ఎంతవరకు తప్పు? అనే విషయం ఆలోచించాలి" అన్నారు తెలుగు మాష్టారు సాంబశివరావు.

అరెస్టయిన చిరంజీవి వెంటనే బయటకు వచ్చేసేడు. సస్పెండయిన డ్రయివరు తిరిగి డ్యూటీలో చేరాడు.

విద్యార్థులు.... ఆర్. టి. సి. వాళ్ళు కల్సి "మున్సిపల్ కార్పొరేషన్" వైపు బయలుదేరారు.

"రోడ్లు బాగుచేయించాలి....
డ్రయినేజీలు సరిచేయించాలి.
రోడ్లమీద నీళ్ళు నిల్వకుండాచేయాలి..
కేకలు వేసుకుంటూ జనం నడుస్తున్నారు ముందుకు.

"మనం ఏదయినా చేసేటప్పుడు ఆలోచించి అసలు కారణభూతుల్ని వెతకి వాళ్ళ ద్వారా జరిగేటట్టు చూసుకోవాలి అంతేగాని ఆవేశాలతో ముందుకు వచ్చి మనం నాశనమయి, ఇతర్లని నాశనంచేయడం మంచి పనికాదు" అన్నారు రావుగారు చిరంజీవి వాళ్ళ ఊరేగింపుకు స్వాగతం చెబుతూ. ❋

